ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY 7
కృష్ణా జిల్లా వార్తలు
బుధవారం 1 జనవరి 2025

పెనమలూరు
● పెనమలూరు ● గన్నవరం
ఆంధ్రజ్యోతి 9
బుధవారం
1 జనవరి 2025
www.andhrajyothy.com



ఆన్‌లైన్ కోర్సులపై అవగాహన కల్పిస్తున్న రిసోర్స్ పర్సన్ అశ్వినీకుమార్

# సాంకేతిక నైపుణ్యాభివృద్ధి శిక్షణతో మెరుగైన ఉపాధి అవకాశాలు

**ఉంగుటూరు, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) :** విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాభివృద్ధి శిక్షణలు సద్వినియోగం చేసుకోవడం ద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఈడీ యునెట్, ఐబీఎం కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కళాశాలలో బీటెక్ సీఎస్ఈ అండ్ ఏఐ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలపై వారం రోజులపాటు నిర్వహించే వర్క్‌షాప్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్‌ప

ర్సన్‌గా విచ్చేసిన అశ్వినీకుమార్ మాట్లాడుతూ ఐటీఎం స్కిల్ బిల్డ్ అనే వెబ్‌సైట్‌తో ఆన్‌లైన్ కోర్సులపై ఇచ్చే శిక్షణా కార్యక్ర మాలు బీటెక్ సీఎస్ఈ అండ్ ఏఐ విద్యార్థుల ఉజ్వలభవిష్య త్తుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈవర్క్‌షాప్‌లో బీటెక్ రెండవ సం.విద్యార్థులకు ఫ్రంటెండ్ డెవలప్‌మెంట్ కోర్సులపై, మూడవ సం.విద్యార్థులకు ఏఐ అండ్ ఎంఎల్ కోర్సులో వారంరోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్, సీఎస్ఈ విభాగాధిపతి ఎస్ఎం రాయ్‌చౌదరి, ఏఐ విభాగాధిపతి కేపీఎస్‌వీ సత్యశ్రీ, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ బి.ఫణి రంగరాజు, బీటెక్ సీఎస్ఈ అండ్ ఏఐ సెకండ్, థర్డ్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

